పత్రికా ప్రకటన
**మే 19, 2025**

# **MGNREGA** లో నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య పెరిగినా ఉపాధిలో పతనం**:** నరేగా సంఘర్ష్ మోర్చా ద్వారా లిబ్‌టెక్ ఇండియా నివేదిక విడుదల

**లిబ్‌టెక్ ఇండియా సంస్థ సంకలనం చేసిన** *"*ది మిస్సింగ్ వర్క్*:* ఎ నేషనల్ రివ్యూ ఆఫ్ ***MGNREGA*** ఇంప్లిమెంటేషన్ ***(FY 2024–25)****"* అనే పేరుతో కొత్త జాతీయ నివేదికను ఢిల్లీ కి చెందిన **NREGA** సంఘర్ష్ మోర్చా **(NSM)** ఈరోజు విడుదల చేసింది. ఈ సంకలనం ఏప్రిల్ 7, 2025 నాటికి ప్రభుత్వ డేటా ఆధారంగా రూపొందించారు.

నివేదిక ఆన్‌లైన్‌లో విడుదల చేయబడింది, ఈ ఆన్లైన్ సమావేశంలో పలు రాష్ట్రాల నుండి  కార్మికులు వేతనాల చెల్లింపులలో జాప్యాలు, ఆధార్ సంబంధిత మినహాయింపులు, బడ్జెట్ పరిమితులు తదితర సమస్యలపై మాట్లాడారు.

కీలక జాతీయ ఫలితాలు **2024–25 (2023–24**తో పోల్చినప్పుడు**):**

- పోయిన ఏడాది తో పోల్చితే పథకంలో నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య **8.6** శాతం పెరిగింది కానీ పని దినాలలో **7.1%** తగ్గింది**.** కుటుంబ స్థాయిలో సగటు పని దినాలు **4.3** శాతం తగ్గాయి.

- **7%** కుటుంబాలు మాత్రమే **100** రోజులు పని పూర్తి చేసుకున్నాయి**.** (గత సంవత్సరం 7.6%).

- నిలిచిపోయిన కేంద్ర నిధుల కారణంగా పశ్చిమ బెంగాల్‌లో వరుసగా మూడో సంవత్సరం ఎలాంటి పని నమోదు కాలేదు.

- ఈ సంవత్సరం నికరంగా **1.16** కోట్ల జాబ్ కార్డులు**, 1.31** కోట్ల మంది కార్మికులు అదనంగా పథకంలో నమోదు చేసుకున్నారు. కానీ ఇది ఉపాధి ఫలితాలను మెరుగుపరచలేదు.

- మొత్తం కార్మికులలో **27.5%** మరియు క్రియాశీల కార్మికులు **1.5%** ఇంకా ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ **(ABPS)**కి అనర్హులు;
- 2024-25 లో కేంద్ర ప్రభుత్వం **₹86,000** కోట్లు మాత్రమే కేటాయించింది. ఇది చాలా తక్కువ. కానీ పౌర సమాజం అడిగింది **₹2.64** లక్షల కోట్లు**(2022-23** లో**)**

రాష్ట్ర**-**స్థాయి ట్రెండ్‌లు **(**సారాంశం**):**

పని దినాలలో పదునైన ఉపాధి క్షీణత: ఒడిశా (34.8%), తమిళనాడు (25.1%), రాజస్థాన్ (15.9%)

బాగా పెరిగిన పని దినాలు: మహారాష్ట్ర (39.7%), హిమాచల్ ప్రదేశ్ (14.8%), బీహార్ (13.3%)

నరేగా సంఘర్ష్ మోర్చా ప్రభుత్వానికి పిలుపు:

- వెంటనే పశ్చిమ బెంగాల్ కు నిధులను పునరుద్ధరించండి.

- **ABPS** ను తప్పనిసరి చేయడం ఆపండి**,** ప్రత్యామ్నాయ వేతన చెల్లింపు విధానాలను అనుమతించండి.

- వాస్తవ డిమాండ్‌కు అనుగుణంగా **MGNREGA** బడ్జెట్‌ను గణనీయంగా పెంచండి,.

- సకాలంలో వేతన చెల్లింపులు జరిగేలా చూడండి, లేని పక్షంలో చట్టం చెబుతున్నట్లు ఆలస్యపు పరిహారం చెల్లించండి. సాంకేతికత వలన జరుగుతున్న ఇబ్బందుల నుండి కార్మికులను రక్షించండి.

**Report Author:**


Adhiraj NREGA Sangharsh Morcha Coordinator, contact: +91 96501 19128

Rahul Mukkera, contact: +91 9346251593


LibTech India – a collective of researchers, engineers, and social workers focused on improving welfare delivery in rural India. **Download the Full Report:** http://libtech.in